క్లుప్తంగా

ఓటు హక్కును తప్పక వినియోగించాలి



తెనాలి: సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు కలిగిన ప్రతివారు తప్పనిసరిగా ఓటు చేయాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ముంబయి) కోస్తాంధ్ర అధ్యక్షుడు పల్నాటి నాగరాజు సూచించారు. స్థానిక 11వ వార్డులోని పూలే కాలనీలో కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికలు, ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ ఓటు హక్కును ప్రజల కోసం పరిపాలన చేసే ప్రభుత్వాలు, నాయకులను ఎన్నుకోవటానికి ఉపయోగించాలని కోరారు. కౌన్సిల్ సభ్యులు ఎం.లిఖిత్, జె.శివశ్యాం, కె.ఫణికుమార్, శ్రీను, ఏసుపాదం, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అలరించిన నమూనా ప్రదర్శన



తెనాలిఅర్బన్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 'స్వీప్' కార్యక్రమంలో భాగంగా తెనాలి మున్సిపల్ కార్యాలయం ముందు కమిషనర్ బండి శేషన్న ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఉద్యోగులు 'ఓటు వేద్దాం 91-తెనాలి మే 13న' అక్షరాలు ప్రతిబింబించే విధంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అనూష, మున్సిపల్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధికారులు, సచివాలయ, మున్సిపల్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో రోడ్ షో

తెనాలిఅర్బన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ తెనాలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4 గంటలకు తెనాలి మండల పరిధిలోని హాఫ్‌పేట, ఖాజీపేట, కొలకలూరు, నందివెలుగు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించనున్నట్లు పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. రోడ్డు షోలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌తో పాటు వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్య పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పేద ఆర్యవైశ్య దంపతులకు సామూహిక షష్టి పూర్తి

తెనాలి: పట్టణ బోసురోడ్డులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో శుక్రవారం సామూహిక షష్టిపూర్తి మహోత్సవాలను నిర్వహించారు. పట్టణానికి చెందిన మదుపల్లి వెంకట మోహన్ శ్రీనివాస్-పద్మజ దంపతుల షష్టిపూర్తి సందర్భంగా ఆర్యవైశ్య సంఘీయుల్లోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన షష్టిపూర్తికి చేరువైన 24 మంది పేద దంపతులకు సామూహిక ఉచిత షష్టిపూర్తి మహోత్సవాలను జరిపించారు.వృద్ధ దంపతులకు మదుపల్లి కుటుంబ సభ్యులు నూతన వస్త్రాలను బహూకరించారు. కార్యక్రమంలో భాగంగా ఆర్య సమాజం వేద ధర్మ ప్రచార సంస్థచే లోక కల్యాణం కోసం ఆయుష్ హోమం, మహా మృత్యుంజయ హోమం జరిపించారు. పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని గాంధీబొమ్మ సెంటర్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. సంఘ నాయకులు మాట్లాడుతూ వేసవిలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ప్రతి రోజు పరిశుభ్రమైన మంచి నీరు తమ సంఘం ద్వారా ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ నాయకులు దాచేపల్లి నరేంద్రకుమార్, కొత్తమాసు వెంకటేశ్వర్లు, గుగ్గిళం మధుసూదనరావు, కె.పున్నారావు, డి.సాయి, డి. శ్రీనివాస్, ఎ.కోటేశ్వరరావు, ఎస్.విష్ణుకిరణ్‌లున్నారు.

ఉర్దూ పాఠశాల తనిఖీ

ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడులోని ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాలను ఎంఈఓ మహబూబ్‌సుభాని శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి తగిన సూచనలు ఇచ్చారు. ఎంఈఓ మాట్లాడుతూ వేసవి ఎండలు తీవ్రంగా ఉండటంతో పిల్లలకు గంటగంటకు తాగునీరు అందించేలా చూడాలని చెప్పారు. ఈనెల 23లోగా పరీక్షలకు సంబంధించిన పేపర్లు మార్కుల జాబితాలు సిద్ధం చేయాలని హెచ్‌ఎంలను కోరారు. 24 నుంచి వేసవి సెలవులు ఇస్తుండటంతో విద్యార్థులకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఆయన వెంట పాఠశాల హెచ్‌ఎం కృష్ణాలీఫాతిమా ఉన్నారు.

జన హృదయాల్లో జగనన్నకు సుస్థిర స్థానం



మున్నంగి రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న శివకుమార్



మున్నంగిలో ముస్లిం సోదరులతో ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శివకుమార్

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్
- మున్నంగి, పిడపర్రు, పిడపర్తిపాలెం గ్రామాల్లో రోడ్ షో
- గ్రామాల్లో హారతులు పట్టిన మహిళలు

మున్నంగి(కొల్లిపర): అందరికీ మంచి చేసే జగనన్నకు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఉందని తెనాలి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మండలంలోని మున్నంగి, పిడపర్రు, పిడపర్తిపాలెం గ్రామాలల్లో స్థానిక పార్టీ శ్రేణులతో కలసి శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంలో ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించారు. మున్నంగిలో సర్పంచ్ వేమూరి దీనమ్మ, ఆరిగ చంద్రారెడ్డి, ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి, గ్రామ పెద్ద ఆరిగ కోటిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం సాగింది. ఆయా గ్రామాల ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్ని అడుగడుగునా ఎమ్మెల్యే అభ్యర్థి లోకల్ శివన్నకు ఘనంగా స్వాగతం పలికారు. మున్నంగి, పిడపర్రు గ్రామాల్లో మహిళలు శివకుమార్‌కు హారతులిచ్చి ఎమ్మెల్యేగా మరలా గెలిచి తమ గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆకాంక్షించారు. మున్నంగి గ్రామంలో పార్టీ శ్రేణులతో కలసి ప్రధాన కూడలిలో ఉన్న శివాలయం, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఉన్న చర్చిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆయన వెంట బైకులపై పార్టీ జెండాలతో ప్రచారం నిర్వహించారు.

ఎమ్మెల్యే అభ్యర్థి శివకుమార్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి చరిత్రలో నిలిచిపోయే పాలన అందించారన్నారు. అటువంటి గొప్ప పాలనలో తాను కూడా భాగస్వామిని అయినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా కిలారి వెంకటరోశయ్యకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని శివకుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ అవుతు శేకరరెడ్డి , సర్పంచ్‌లు వేమూరి ధీనమ్మ, దూరు రత్నబాబు, బొల్లు కరుణశ్రీ, ఉపసర్పంచ్ ఆళ్ళ శివనాగిరెడ్డి, ఆళ్ళ మల్లారెడ్డి, కళ్ళం వెంకటప్పారెడ్డి, లంకిరెడ్డి మురళిరెడ్డి, వేమూరి కిషోర్‌బాబు, వీసా డేవిడ్‌రాజు, శిఖా వెంకయ్య, ఉన్నవ ప్రవీణ్, యండ్రపాటి మృత్యుంజయరావు, దాసరి సురేష్ , వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరికలు

పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శివకుమార్



పార్టీలో చేరిన టీడీపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: తెనాలి పట్టణంలో వైఎస్సార్ సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా పట్టణ 36వ వార్డుకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరారు. గంగానమ్మపేటలోని శ్రీ కృష్ణ మందిరం వద్ద గురువారం సాయంత్రం ఏర్పాటైన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సమక్షంలో వీరంతా వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీ నాయకుడు ఏ.సిరికృష్ణ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరందరికీ ఎమ్మెల్యే శివకుమార్ పార్టీ కండువాలను కప్పి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్టు బట్టా గోపి, బట్టా తేజ తదితరులు చెప్పారు. పట్టణంలోనే నిత్యం అందుబాటులో ఉండే శివకుమార్ గెలుపుతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందనేది తమ భావనగా చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి శాయశక్తులా కృషి చేస్తామని చెప్పారు. వీరితో పాటు పార్టీలో చేరిన వారిలో హరి, వాసు, మైలా గంగా, సయ్యద్ నసీర్, అక్కి పోలు రాజు, సాయి, సుబ్బారెడ్డి, సురేష్, రమణ, వెంకట్రావు, సాంబశివరావు, సుబ్బలక్ష్మి, రమ్య, లక్ష్మి, రమణ తదితరులున్నారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందపాటి శేషగిరిరావు, 35వ వార్డు కౌన్సిలరు గొడవర్తి హరేరామ్, సయ్యద్ జిలాని, ఏలూరి శేషగిరిరావు, భాస్కరుని లక్ష్మీనారాయణ, శివనాగమల్లేశ్వరరావు, గిరి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యకర సమాజం




ర్యాలీలో పాల్గొన్న అధికారులు

తెనాలిఅర్బన్: ఫ్రైడేను డ్రైడేగా అంతా పాటించాలని మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కె.హెలెన్ నిర్మల సూచించారు. మలేరియా విభాగం ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో దోమల నియంత్రణకు అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసి దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఇంటి పరిసరాల్లో ఉన్న పాత వస్తువుల్లోని నీటిని తొలగించాలని సూచించారు. దోమకాటు వలన అనే వ్యాధులు ప్రబలుతాయని చెప్పారు. తెనాలి సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నీటి కుంటలు, పాత వస్తువులు దోమలకు నిలయాలని చెప్పారు. వాటిని ప్రతి శుక్రవారం శుభ్రం చేయాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సుల్తానాబాద్‌లోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, బందారు మల్లీశ్వరరావు, జి.రవికుమార్, టి.శివరామప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు, మలేరియా, ఫైలేరియా, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రంగస్థల వేదికపై అలరించనున్న 'మట్టి మనిషి'

- 24న హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రదర్శన
- దర్శకత్వం వహించిన ప్రఖ్యాత దర్శకురాలు నస్రీన్ ఇషాక్



మట్టిమనిషి నవల

తెనాలి: పొన్నూరు సమీపంలోని చేబ్రోలుకు చెందిన సుప్రసిద్ధ రచయిత డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి నవల 'మట్టిమనిషి' రంగస్థల నాటకంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ప్రముఖ నాటక సంస్థ నిభా థియేటర్ ఎన్సెంబుల్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ సాయంత్రం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ నాటికను ప్రదర్శించనున్నారు. తెనాలి నాటక రచయిత వల్లూరు శివప్రసాద్ ఈ నవలను నాటకీకరించగా, సుప్రసిద్ధ రంగస్థల నటి, దర్శకురాలు నస్రీన్ ఇషాక్ దర్శకత్వంలో ప్రదర్శనకు సిద్ధమైంది. డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి మెమోరియల్ ఫౌండేషన్ సహకారం అందిస్తోంది. 1970లో 'మట్టిమనిషి' నవల ఓ దినపత్రికలో ఆదివారం అనుబంధంలో సీరియల్‌గా ప్రచురితమైంది. 1972లో ప్రచురితమైంది. 1995-2000లో ఉస్మానియా యూనివర్శిటీ ఎంఏ ఫైనల్ విద్యార్థులకు పాఠ్యాంశంగా ఎంపిక చేసింది. నేషనల్ బుక్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా 14 భారతీయ భాషల్లోకి అనువదించి ప్రచురింపజేశారు. 'మాస్టర్ పీసెస్ ఆఫ్ ఇండియన్ లిటరేచర్' అనే కాలమ్‌లో ప్రస్తావించిన నన్నయ నుంచి నేటి వరకు వెయ్యేళ్ల తెలుగు సాహిత్యంలో వచ్చిన గొప్ప రచనల్లో 'మట్టిమనిషి' నవలను 13వ రచనగా పేర్కొన్నారు.

నూతనోత్తేజం నస్రీన్ ఇషాక్

నాటక దర్శకురాలు నస్రీన్ ఇషాక్‌కు 20 ఏళ్లకు పైగా అనుభవముంది. ఢిల్లీలోని నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్‌డీ)లో గ్రాడ్యుయేషన్ చేశారు. నటిగా సుప్రసిద్ధ దేశ, విదేశీ నాటకరంగ దర్శకులతో పనిచేశారు. ఎన్ఎస్‌డీలో నటిగా ఏడేళ్ల అనుభవం. వివిధ సంస్థల్లో చలనచిత్ర అధ్యాపకురాలిగా, డబ్బింగ్ కళాకారిణిగా, కాస్ట్యూమ్ డిజైనర్‌గా, థియేటర్ ఆర్ట్స్ అధ్యాపకురాలిగా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ గెస్ట్ లెక్చరర్‌గా చేశారు. హైదరాబాద్‌లోని 'సమాహార' అనే సంస్థ సహచర్యంతో తన సొంత గ్రూప్ 'నిభా థియేటర్ ఎన్సెంబుల్'తో 2016 నుంచి నాటకాలకు దర్శకత్వం వహిస్తున్నారు. పలు విదేశీ నాటకాలను హిందీలోకి అనువదించారు. చలం రచించిన 'మైదానం' నవలను రంగస్థలంపైకి తీసుకురావటం గొప్ప ప్రయోగం. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ 'పాకుడురాళ్లు' నవలను అదే పేరుతో నాటకంగా తీసుకొచ్చారు. మళ్లీ ఇప్పుడు వాసిరెడ్డి సీతాదేవి నవల 'మట్టిమనిషి' నాటకంగా జనంలోకి వస్తోంది.

ముగ్గురు అభ్యర్థుల నామినేషన్

తెనాలిరూరల్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు శుక్రవారం తమ నామినేషన్లు దాఖలు చేశారు. తెనాలి అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మొట్టమొదటి నామినేషన్‌ను జై భారత్ నేషనల్ పార్టీ నుంచి షేక్ బాషా దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్‌కు ఆయన అందజేశారు. అదే విధంగా బహుజన సమాజ్ వాదీ పార్టీ నుంచి కారుమంచి సునీల్ సందీప్ తెనాలి అసెంబ్లీ ఎన్నికలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయగా పిరమిడ్ పార్టీ నుంచి జె. మల్లికార్జునరావు నామినేషన్ వేశారు. వారు సంబంధిత నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నామినేషన్ల సందర్భంగా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ ఎం.రమేష్, సీఐలు, ఎస్ఐలు ఉదయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద బందోబస్తు పర్యవేక్షించారు.

జగనన్నతోనే అన్ని వర్గాలకు న్యాయం

తెనాలిరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాలకు సమ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తనయుడు అన్నాబత్తుని సత్యనారాయణచౌదరి అన్నారు. రూరల్ మండల గ్రామం బుర్రిపాలెంలో శుక్రవారం సాయంత్రం ఆయన పార్టీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమై వారికి గత ఐదేళ్లలో అందించిన పథకాల గురించి వివరించారు. ముందెన్నడూ లేనంతగా గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకు వేసి తన తండ్రి అన్నాబత్తుని శివకుమార్‌ను, ఎంపీ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్యను గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఎంపీటీసీ గోపిశెట్టి రమాదేవి, అడుసుమల్లి అజయ్, రాచపూడి కనకరత్నం, ఎలీషా, డల్లి మధు, ప్రేమ్‌కుమార్, కూరపాటి రవి, ఖాజా తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపుకు సహకరించండి

- వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి శివకుమార్ సతీమణి పుష్ప, చైర్‌పర్సన్ రాధిక
- 12వ వార్డు అయ్యప్పనగర్ నుంచి ఎన్నికల ప్రచారం



మహిళలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న పుష్ప, రాధిక

తెనాలిఅర్బన్: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ తెనాలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ సతీమణి పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికలు ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని 12వ వార్డు అయ్యప్పనగర్ నుంచి శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధిని తెలియజేసే కరపత్రాలు పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, మాజీ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, కౌన్సిలర్లు కొర్ర యశోద, వైస్సార్ సీపీ నాయకులు రాళ్ళబండి సుష్మ, రాళ్లబండి కిషోర్, దేవరపల్లి కిషోర్‌కుమార్, కఠారి హరీష్, తాడిబోయిన రమేష్, దేవరపల్లి భూషణం, అత్తోట శ్యామ్, పల్లె శ్యామూల్, పెద్ద సంఖ్యలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అవగాహనతో అగ్ని ప్రమాదాలు దూరం



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

తెనాలి రూరల్: అగ్ని ప్రమాదాలు, విపత్తులు సంభవించినప్పుడు ఆందోళన చెందకుండా సంయమనంతో వ్యవహరిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని తెనాలి సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కె. కృష్ణారెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం తెనాలి గంగానమ్మపేటలోని ఏ1-ఏ1 రోడ్డులో గల కిమ్స్, జేవీఎం వైద్యశాల సిబ్బంది, రోగులకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు వెంటనే చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. ముఖ్యంగా వైద్య శాలల్లో ప్రమాదం సంభవిస్తే బయటకు వెళ్లే అత్యవసర మార్గాలు, మెట్ల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. వైద్యశాలలో ఉండే అగ్నిమాపక యంత్రాలను వినియోగించే తీరును ప్రదర్శించారు. కార్యక్రమంలో వైద్యశాల వైద్యులు, సిబ్బంది, అగ్నిమాపక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పలు ఆలయాల వద్ద అన్న సంతర్పణ



పట్టాభిరామ దేవస్థానం వద్ద అన్న సంతర్పణ చేస్తున్న వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ సంజీవరెడ్డి

తెనాలిఅర్బన్: శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పలు దేవస్థానాల వద్ద శుక్రవారం అన్న సంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. బాలాజీరావుపేటలోని పట్టాభిరామ దేవస్థానంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమాన్ని 34వ వార్డు వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి ప్రారంభించారు. ముందుగా దేవస్థానంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాఘవ, ఆలయ పూజారి నాగ మారుతీ తదితరులు పాల్గొన్నారు.

- నెహ్రూ రోడ్డులోని సీతారాముల దేవస్థానంలో మునిపల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ముందుగా దేవాలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఘట్టమనేని రామకృష్ణ, కన్నెగంటి మురళి, ఈదర వెంకట పూర్ణచంద్, గుమ్మడి ప్రసాద్, అత్తోట శరత్, తదితరులు పాల్గొన్నారు.
- రజకపేటలోని ప్రసన్నాంజనేయ స్వామి, షిరిడి సాయిబాబా దేవస్థానం కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చందోలు శంకరరావు, హిమాచలరావు, బేతపూడి రాధ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉన్నా

- గత పదేళ్లలో ఏనాడూ పట్టణ ప్రజలకు దూరం కాలేదు
- ప్రతిపక్ష నాయకుడిలా ఎప్పుడో ఓసారి వచ్చి పోయే వాడిని కాదు
- తెనాలి క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే శివకుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: శాసనసభకు ఎన్నికైన ప్రజా ప్రతినిధి అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండటమనేది తెనాలిలో తాను తీసుకొచ్చిన తొలి మార్పుగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. తనను నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలనేది ఎమ్మెల్యేగా తన బాధ్యతగా భావించానని స్పష్టం చేశారు. తెనాలి క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులతో శుక్రవారం సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లుగా తెనాలిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని గుర్తు చేశారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా తన అవసరం పడినప్పుడు స్వేచ్ఛగా కలిసేందుకు వీలుందనేది అందరికీ తెలిసిన విషయమేనని చెప్పారు. జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌లా హైదరాబాద్‌లో ఉంటూ ఎప్పుడో ఒకసారి వచ్చిపోయే ఎమ్మెల్యేను కాదన్నారు. తెనాలి నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.1800 కోట్ల సంక్షేమాన్ని పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు నేరుగా ఖాతాల్లో జమ చేసినట్టు గుర్తుచేశారు. 27 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషనుతో సహా అందజేశానని చెప్పారు. నాడు-నేడు పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్ని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. అందరికీ మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అప్‌డేట్ చేయటమే కాకుండా కొత్తగా మూడు అర్బన్ హెల్త్ సెంటర్లను నిర్మించినట్టు తెలిపారు. పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న నాదెండ్ల మనోహర్ తెనాలికి ఏం చేశారో గమనించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరువీధుల సాంబశివరావు, కోట మాల కొండలరావు, శ్రీనివాసరావు, బాబూలాల్, రవికృష్ణ, సాంబశివరావు, శివప్రసాద్, గోపాలకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దాళి శేషాచలం, వుప్పల వరదరాజులు, గొడవర్తి సాయిహరేరామ్, దేసు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

25 నుంచి సంస్కృత భాష శిక్షణ తరగతులు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస శర్మ, మురళీకృష్ణ

తెనాలిఅర్బన్: కోట లక్ష్మయ్యనాయుడు సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ వైఖానస సేవా సంఘం తెనాలి వారి సహకారంతో ఈ నెల 25 నుంచి గంగానమ్మపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో సంస్కృత భాషా ప్రవేశ ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. వేణుగోపాల స్వామి దేవస్థానం ఆవరణలో శుక్రవారం శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ ధార్మిక ప్రచారకులు డాక్టర్ డీఎస్ దీక్షితులు, దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి మల్లీశ్వరిలు తరగతులను ప్రారంభిస్తారని చెప్పారు. ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని చెప్పారు. సూరేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ప్రముఖ సంస్కృత పండితులు బ్రహ్మశ్రీ కుచిబట్ల శ్రీనివాసశర్మ శిక్షణ ఇస్తారన్నారు. తెనాలి పట్టణం, పరిసర గ్రామాల్లోని పెద్దలు, పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డి.మురళీకృష్ణ, మేడూరి శ్రీనివాసమూర్తి, పి.వినాయకరావు, సిహెచ్.రామలింగేశ్వరరావు, టి.రఘునాగమల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మోటారు మెకానిక్స్ అసోసియేషన్‌కు స్థలం కేటాయింపుపై హర్షం



సీనియర్ మెకానిక్ కృష్ణారావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: స్థానిక బుర్రిపాలెంరోడ్డులోని హీరో మోటార్స్ షోరూమ్‌లో ఆంధ్రా ప్యారిస్ మోటారుసైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. ఇచ్చిన హామీ మేరకు అసోసియేషన్‌కు స్థలం కేటాయించిన ఎమ్మెల్యే శివకుమార్‌కు అంతా ధన్యవాదాలు తెలియజేశారు. జన్మదినం జరుపుకుంటున్న సీనియర్ మెకానిక్ అడపా కృష్ణారావుకు ఎమ్మెల్యే శివకుమార్‌ను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, ఖాశిం, ఆంజనేయులు, గోపి, వాహబ్ కరిముల్లా, అడపా సంపత్ రాయుడు, పోపూరి డేవిడ్, కె.రమేష్, ఎం.వెంకటేశ్వరరావు, సీహెచ్ బ్రహ్మం, వైఎస్సార్ సీపీ నాయకులు మాలేపాటి హరిప్రసాద్, అక్కిదాసు కిరణ్, కాళిదాసు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బార్ అధ్యక్షుడికి సత్కారం



ప్రభాకర్‌ను సత్కరిస్తున్న సంస్థ సభ్యులు

తెనాలిరూరల్: తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన సీనియర్ న్యాయవాది బేతాళ ప్రభాకర్‌ను భరత్ కుమార్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు శుక్రవారం సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పాముల కృష్ణ, కార్యదర్శి వున్నవ కిషోర్ బాబు, సభ్యులు కంచర్ల నరేష్, బండి రవి వర్మ, సభ్యులు పాల్గొన్నారు.